ఉద్యోగుల దీక్షకు మద్దతుగా కూర్చున్న పీఆర్‌టీయూ నాయకులు

కొనసాగుతున్న దీక్షలు

ఆదిబట్ల, డిసెంబర్ 24: సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక దీక్షలు మంగళవారం నాటికి 18వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు బుర్రకథలు, కోలాటాలు, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ నిరసన తెలిపారు. ధర్నాకు టీపీటీఎఫ్, పీఆర్‌టీయూ తెలంగాణ, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని వీడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, సమగ్ర పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్‌పాషా, ప్రధాన కార్యదర్శి సంపత్, సాయికుమార్, మహిళా నాయకురాలు శ్రీలత, పద్మ, భార్గవి, సుజాత, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు అదృష్టరావు, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

3 నుంచి క్రికెట్ టోర్నమెంట్

కడ్తాల్, డిసెంబర్ 24: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రంలో కేపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నీ కో-ఆర్డినేటర్ కందికంటి అనిల్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్గనైజర్స్‌తో కలిసి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 26లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 90100 92753ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్.మహేశ్, రాజేందర్‌గౌడ్, హెచ్‌ఆర్.మహేశ్, ఉపేందర్, కార్తీక్‌గౌడ్, మహేశ్, మణికిరణ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

జెండాను ఆవిష్కరించిన సీపీఐ నాయకులు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 24 : మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో సీపీఐ 100 వసంతాల ఉత్సవాల నిర్వహణలో భాగంగా మంగళవారం సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె రామస్వామి హాజరయ్యారు. అనంతరం సీపీఐ 100 సంవత్సరాల చరిత్రకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి పోచయ్య, నాయకులు కృష్ణగౌడ్, మంజుల, శివ, నర్సింహులు పాల్గొన్నారు.

అప్పోజిగూడను మున్సిపాలిటీలో కలపాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న అప్పోజిగూడ గ్రామస్తులు

మొయినాబాద్, డిసెంబర్24: మొయినాబాద్ మున్సిపాలిటీలో అప్పోజిగూడ గ్రామాన్ని విలీనం చేయాలని మంగళవారం అప్పోజిగూడ గ్రామానికి చెందిన గ్రామస్తులు ఎంపీడీవో సంధ్య, డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కు వినతి పత్రం అందించారు. గతంలో చిలుకూరు గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ పంచాయతీకి రెవెన్యూ లేదని, దానికి ఆదాయం కూడా సరిగ్గా ఉండదని చెప్పారు. కావున మొయినాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో తమ గ్రామాన్ని కలుపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు శ్రీరాములు, సురేశ్, మల్లేశ్, రాజ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యాచారం, డిసెంబర్24: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం సీఐ నరసింహరావు కథనం ప్రకారం.. మండలంలోని తక్కళ్లపల్లితండాకు చెందిన ఆంగోత్ హరినాయక్ (44) వ్యక్తిగత పనుల కోసం యాచారం వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. తండా వద్దకు రాగానే తన ఇంటివైపు రోడ్డు దాటుతుండగా మాల్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఓ కారు హరినాయక్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన హరినాయక్‌ను స్థానికులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 24: క్రైస్తవుల ప్రముఖ పర్వదినమైన క్రిస్మస్ పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని చర్చిలు మంగళవారం ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. బుధవారం పట్టణంలోని జియోన్ ఎంబీ చర్చి, న్యూ అఫోస్‌పూల్, బాపిస్టు, యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం, ఎబ్రాన్ చర్చిలు ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. జియోన్ ఎంబీ చర్చి వద్ద ప్రత్యేకంగా విద్యుత్ నక్షత్రాన్ని ఏర్పాటు చేశారు. చర్చిల్లో యేసుక్రీస్తు జీవితం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నాటక ప్రదర్శన, క్రిస్మస్ కేక్‌కట్ చేసే వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివిధ చర్చీల పాస్టర్లు తెలిపారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్ : మండల కేంద్రంలోని మెథడిస్టు చర్చిని రంగురంగు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. బుధవారం చర్చిలో యేసు క్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రార్థనలు నిర్వహించనున్నారు. చిలుకూరు, హిమాయత్‌నగర్, పెద్దమంగళారం, కనకమామిడి, శ్రీరాంనగర్, అమ్డాపూర్, అజీజ్‌నగర్, ఎన్కేపల్లి, నాగిరెడ్డిగూడ, చిన్నమంగళారం, ఎల్కగూడ, సురంగల్, మర్తుజాగూడ, తోలుకట్టా, మోత్కుపల్లి గ్రామాల్లోని చర్చిలు ముస్తాబు చేశారు.

షాద్‌నగర్ పట్టణంలో క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన జియోన్ ఎంబీ చర్చి

ఆమనగల్లులో ముస్తాబైన ఎంబీ ఫీలదెల్ఫియా చర్చి

ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

కులమతాలకతీతంగా క్రిస్మస్

ఆమనగల్లు : సెమీ క్రిస్మస్‌లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ సోనా శ్రీనూనాయక్

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 24 : క్రీస్తు ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ నాయకుడు ఆకుల యాదగిరి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్‌ను కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు : మండల పరిధిలోని రాంనూంతల పెద్ద తండాలో ఇమ్మాన్‌యేల్ చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ సోనా శ్రీనూనాయక్ విచ్చేసి కేక్ కేట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు కేతావత్ శ్రీధర్‌నాయక్, భూక్య లక్ష్మణ్‌నాయక్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వేను పక్కాగా చేపట్టాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, డిసెంబర్24: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. మండలంలో సర్వే కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండలంలోని అన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి తిరుపతయ్య, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను విస్మరించింది

ధర్నా అనంతరం కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కడ్తాల్, డిసెంబర్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన, హమాలీ కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. కార్మికులకు ఇస్తామని ప్రకటించిన ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్స్‌రెన్స్‌ను అమలు చేయలేదని తెలిపారు. 50 ఏండ్లు నిండిన కార్మికులకు రూ.5వేల పింఛన్, పని చేసే సమయంలో చనిపోయిన కార్మికుడికి రూ.50 లక్షల బీమాను అందజేయాలన్నారు. హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు కార్మికులు ఏఐటీయూసీ నుంచి సీఐటీయూలోకి చేరగా, వారికి గుర్తింపు కార్డులను నాయకులు అందజేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు శివశంకర్, బాలరాజు, పోచయ్య, వెంకటయ్య, హమాలీలు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ సెక్రటరీగా రాకేశ్‌భవాని

ఇబ్రహీంపట్నం రూరల్, డిసెంబర్ 24 : తెలంగాణ గవర్నమెంట్ కళాశాల టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ)కు జరిగిన ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాకేశ్‌భవాని ఉస్మానియా యూనివర్సిటీ సెక్రటరీగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు ఉస్మానియా యూనివర్సిటీ ప్యాకల్టీక్లబ్‌లో నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాస్‌రావు, రాజేంద్రకుమార్, రాజులు వ్యవహరించారు. ఈ సందర్భంగా రాకేశ్‌భవాని మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులతో పాటు ప్రధాన కార్యదర్శి బ్రిజేశ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చేవెళ్ల టౌన్: పెరియల్ రామస్వామి నాయకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

షాబాద్ మండలం నాగరగూడలో పెరియర్ రామస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెరియల్ రామస్వామికి ఘన నివాళి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 24: మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి పెరియల్ రామస్వామి నాయకర్ అని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు తెలిపారు. మంగళవారం పెరియల్ రామస్వామి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భానాసా జిల్లా అధ్యక్షుడు ఆర్కే, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్, కృష్ణ, శేఖర్, నర్సింహులు, అంజయ్య పాల్గొన్నారు.

షాబాద్: మండల పరిధిలోని నాగరగూడలో పెరియర్ రామస్వామి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, పెంటయ్య, పాండు, వెంకటస్వామి, లింగం, వెంకటేశ్, నర్సింహులు, సత్తిరెడ్డి, బాబు, శేఖర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శిబిరంలో మందులు అందజేస్తున్న వెంకటేశ్‌గుప్తా, దశరథ్‌నాయక్, వైద్యులు

కడ్తాల్, డిసెంబర్ 24: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్-రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-గంప లక్ష్మయ్యగుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కామినేని దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీరాంనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కడ్తాల్, డిసెంబర్ 24: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందాడు. ఆయన వైద్య ఖర్చుల కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా శ్రీనివాస్‌కు రూ.30 వేల చెక్కు మంజూరైంది. మంగళవారం గ్రామంలో లబ్ధిదారుడికి మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆ చెక్కును అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రియ, నాయకులు రమేశ్‌నాయక్, పాండు, శ్రీను, టికులాల్‌నాయక్, భీమన్, భీక్యానాయక్ ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలందిస్తాం

తుర్కయాంజాల్, డిసెంబర్ 24 : రైతులకు మెరుగైన సేవలందించడమే సహకార సంఘాల లక్ష్యమని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం రూపొందించిన నూతన సంవత్సరం- 2025 క్యాలెండర్‌ను మంగళవారం సంఘం కార్యాలయంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయాంజాల్ సహకార సంఘం అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యుల సమన్వయంతో ముందుకెళుతున్నామని తెలిపారు. సంఘం తరపున నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మమ్మ, కార్యదర్శి రాందాస్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

ఆయూష్ (ఫైల్)

ఆదిబట్ల, డిసెంబర్ 24: ఇంటి నుంచి బయటికి వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకటేష్ వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌కు చెందిన ఆయూష్ (14)తన తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌కు వలస వచ్చారు. కొంగరకలాన్ గ్రామంలోని ఓ వెంచర్‌లో ఇంటి నిర్మాణం పనుల్లో కూలీ పని చేస్తున్నాడు. తల్లిదండ్రులు ఇంట్లో లేనప్పుడు ఆయుష్ ఈ నెల 19న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. తెలిసిన వారి ఇండ్లలో వెతికినా బాలుడి ఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఇర్విన్‌లో మేకల చోరీ

మాడ్గుల, డిసెంబర్24: మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన రాజమోని మల్లేశ్ యాదవ్‌కు చెందిన 5 మేకలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు సీఐ జగదీశ్ తెలిపారు. ఈ చోరీపై సీఐ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

బాధితుడికి ఆర్థికసాయం

మాడ్గుల, డిసెంబర్ 24: మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట రాములమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది. విషయం తెలుసుకున్న గ్రామ నాయకుడు బోదాసు వెంకటేశ్ కట్ట రాములమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దవాఖాన ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఆయన వెంట గ్రామ నాయకులు మల్లేశ్, పోషయ్య, రాజు, జంగయ్య, శివ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బుగ్గమ్మకు ఆర్థిక సాయం అందజేస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు

కడ్తాల్, డిసెంబర్ 24: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బుగ్గమ్మ భర్త మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు మంగళవారం మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో డీలర్లు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అసోసియేషన్ తరపున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, డీలర్లు సుధాకర్‌రెడ్డి, దశరథ్, శేఖర్, కృష్ణయ్య, జంగయ్య, వెంకటయ్య ఉన్నారు.

సైక్లింగ్‌లో సత్తా చాటిన చరితా రెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్24: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శ్లోకా స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న చరితారెడ్డి సైక్లింగ్‌లో అండర్ 14 కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ నెల 27, 28, 29న జరుగనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు ఎంపికయ్యారు. దీంతో పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఇలాంటి పతకాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

సర్టిఫికెట్లు అందజేత

రంగారెడ్డి జిల్లా జన శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్, బ్యూటీషన్ కోర్సులు పూర్తి చేసిన వారికి మంగళవారం బడంగ్‌పేటలో ఉన్న ప్రజా భవనంలో సర్టిఫికెట్లను మేయర్ చిగిరింత పారిజాతా నర్సింహారెడ్డి అందజేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సొంతకాళ్ల పై నిలబడటానికి ఇదే మంచి అవకాశమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత, జన శిక్షణ డైరెక్టర్ రామ్మోహన్, విజయ లక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు. -బడంగ్‌పేట, డిసెంబర్24

అమిత్‌షాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

యాచారం, డిసెంబర్24: బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం మండలంలోని తులేఖుర్దు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అమిత్‌షా, మోదీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను హోంమంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'గో రక్ష మహా పాదయాత్ర'కు సంఘీ భావం

అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకున్న గో రక్ష మహా పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న స్థానిక నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 24 : ప్రపంచంలో మానవుడికి మేలు చేస్తున్న ఏకైక ప్రాణి గోవు అని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. అఖిల భారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరమపూజ్య గో రుషి 'శ్రీ దత్త శరణానంద్ స్వామిజీ' ఆశీస్సులతో సెప్టెంబర్ నుంచి 27 మార్చి 2025 వరకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన గో రక్షణ మహా పాద యాత్ర మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకున్నది. స్థానిక నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బాల కృష్ణ గురుస్వామి మాట్లాడుతూ దేశవాళీ గోవులు, ఎడ్లను కాపాడాలన్నారు. గో ఉత్పత్తులను వాడి.. గో ఆధారిత వ్యవసాయం చేసే మట్టిని, భూమిని పర్యావరణాన్ని కాపాడి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా జీవించాలన్నారు. వైజ్ఞానిక పరంగా గో సంతతి వల్ల కలిగే ప్రయోజనాలను చాటిచెబుతున్నట్లు తెలిపారు. అన్ని జాతులు, కులాలు, మతాలు, రాజకీయ పార్టీల నాయకులు ఈ మహాయజ్ఞానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు భూకైలాస్‌గౌడ్, ధనంజయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్, మచ్చందర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, సాంబ ఉన్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

బడంగ్‌పేట, డిసెంబర్ 24: సామాన్య ప్రజలకు భవిష్యత్ చూపిన మహానాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. మంగళవారం బడంగ్‌పేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాలాపూర్ చౌరస్తా వరకు బీఎస్పీ అధినేత్రి మాయవతి ఆదేశాల మేరకు ఇబ్రాం శేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. నల్లా బ్యాడ్జీలు ధరించి బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్‌ను అవమానించడం సిగ్గు చేటన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా వచ్చిన పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులకు రాజ్యాంగం పై గౌరవం లేదన్నారు. అమిత్ షా రాజీనామా చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, దొడ్డి శ్రీనివాస్, రాములు, గ్యార నర్సింహ, బహుగుణ పాల్గొన్నారు.